

సత్యవాక్కు
THE WORD OF TRUTH
క్రైస్తవ మాసపత్రిక
NOVEMBER - 2015
సంవత్సర చందా రూ. 50/-

## టి.వి ద్వారా క్రీస్తు సంఘముల సువార్త పరిచర్యలు

**సత్యవాణి :**

| | | |
|---|---|---|
| **ఆదివారం సాయంత్రం** | : | 6.00 గంటలకు శుభవార్త |
| **బుధవారం సాయంత్రం** | : | 6:30 గంటలకు రక్షణ |
| **గురువారం మధ్యాహ్నం** | : | 2:30 గంటలకు రక్షణ |
| **ప్రతి ఆదివారం ఉదయం** | : | 7:00 గం॥ మనకాపరి టి.వి (తెనాలి గుంటూరు ఏరియాలో) |
| ప్రసంగీకులు | : | జాషువా గూటం<br>రిక్కీ గూటం<br>రోనీ గూటం. |

పై కార్యక్రమములను టి.విలో చూడండి. మీ బంధు మిత్రులను కూడ ప్రోత్సహించండి. ఉచిత బైబిలు కోర్సుకొరకు మాకు ఈరోజే వ్రాయండి


SATYA VANI

P.O.BOX.80, KAKINADA

Pin : 533004

Ph : 0884-2363722

98489 98547

www.satyavanicoc.com

# సత్యవాక్యు

## THE WORD OF TRUTH


P.o. Box -80, KAKINADA,A.P. 533 001
Ph : 0884 - 2363722, 98489 98547

Editor :
**Joshua Gootam**


*Pleading for Restoration of First Century Christianity*

సంపుటి - 36 | నవంబరు- 2015 | సంచిక - 4


## సువార్త పిలుపు
### *(The Gospel Call)*

అనేకులు మా వద్దకు వచ్చి దేవుడు వారిని సువార్త సేవకు పిలిచినట్లు చెబుతు యుంటారు. దేవుడే తన స్వంత స్వరముతో వారిని పిలిచినట్లు కొందరు చెబుతారు. మరి కొందరయితే తాము నిద్రించుచుండగా క్రీస్తు కలలో కన్పడి వారిని పిలిచినట్లు చెబుతారు. ఇంకా కొందరయితే తాము వర్ణింపలేని గొప్ప అనుభవమును వారికిచ్చుట ద్వారా ప్రభువు వారిని రక్షణలోనికి పిలిచినట్లు చెబుతారు. వీరందరు కూడ ప్రభువు ఆయా విధములుగ దేవుడు వారిని పిలిచి రక్షించి నట్లు భావించుదురు. అయితే దీని విషయమై బైబిలు ఏమి బోధించుచున్నది? మీకొక చిన్న హెచ్చరిక ఇయ్యవలెనని కోరుచున్నాను. ప్రభువు యొక్క స్వరమును వినుచున్నట్లు ఆయనను చూచుచున్నట్లు చెప్పుకొను వారిని గూర్చి జాగ్రత్త కలిగి యుండుడి.

ప్రభువు మనతో మాట్లాడు చున్నారా? అయితే ఎట్లు మాట్లాడు చున్నారు? అనే విషయాన్ని దైవ వేదము నుండి ఇప్పుడు కొంత గమనించుదము. హెబ్రీ 1:1,2 ను చదివిన యెడల దీనికి జవాబు అక్కడ వ్రాయబడి యున్నది. "పూర్వకాలమందు నానా సమయముల లోను నానా విధములుగాను ప్రవక్తల ద్వారా మన పితరులతో మాటలాడిన

దేవుడు,ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. అయన ఆ కుమారుని సమస్తమునకు వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను". దీనిని బట్టి దేవుడు తన కుమారుని ద్వారా మనతో ఈనాడు మాటలాడు చున్నట్లు గ్రహించు కొనగలము. అందుకే"ఈయన నాప్రియ కుమారుడు, ఈయనయందు నేనానందించు చున్నాను. ఈయన మాట వినుడని"తండ్రియైన దేవుడు క్రీస్తును గూర్చి సాక్ష్యము పలికెను(మత్తయి 17:5).

మనము యేసుక్రీస్తు మాటను వినవలెననిన,ఆయన మనతో ఎట్లు మాట్లాడుచున్నారు?క్రీస్తు ప్రత్యక్షముగా ఈనాడు మనతో మాట్లాడుచున్నారా?అనే ప్రశ్న మనకు రావచ్చును. దీనికి జవాబుగా మనము యోహాను 20:30,31 వచనములను చదువుకొందము. "మరియు అనేకమైన ఇతర సూచక క్రియలను యేసుతన శిష్యుల యెదుట చేసెను. అవి ఈ గ్రంథమందు వ్రాయబడి యుండలేదు గాని యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును,నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి వ్రాయ బడెను".క్రీస్తును గూర్చిఅవి ఎందుకు వ్రాయబడెను?మనము ఆయనను నమ్మునట్లు అవి వ్రాయబడెను. అవి ఎక్కడ వ్రాయబడెను? క్రొత్త నిబంధనలో వ్రాయబడెను గదా. గనుక మనము క్రొత్త నిబంధన గ్రంథమును చదివిన యెడల దేవుని చిత్తమును ఎరుగ గలము.

మరల,"వినుట వలన విశ్వాసము కలుగును,వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును"అని రోమా 10:17లో మనము చూడగలము. విశ్వాసము మరొక విధముగా కలుగునా? అట్లయితే లేఖనములు దానిని గూర్చి ఏమియు బోధించుటలేదు. మేము ఆ స్వరము విన్నాము, ఈ సంగతిని చూచాము అని చెప్పుకొనేవారు అనేకులు న్నారు. నిజమే గాని అట్టి దానిని గూర్చి బైబిలు ఏమియు బోధించుటలేదు. సరిగదా,దేవుని వాక్యమును వినుటద్వారా గాని,చదువుట ద్వారా గాని విశ్వాసము కలుగునని బైబిలు బోధించుచున్నది. మనకున్న బైబిలు ఒక్కటే,గనుక ఉన్న విశ్వాసము ఒక్కటే(ఎఫెసీ 4:5).

దేవుని వాక్యమును వినుట ద్వారా విశ్వాసము కలుగుచున్నందున, మనము వాక్యమును పఠించవలెనని, పరిశోధించవలెనని హెచ్చరింపబడి యున్నాము(2 తిమో 2:15; యోహాను 5:39). లేఖనములు పరిశుద్ధాత్మావేశము వలన కలిగినవి గనుక అవి సర్వ సంపూర్ణ

ములు(2తిమో 3:16,17).

సువార్త ప్రకటింపబడుటకు దేవుడు మానవులపై ఆధారపడి యున్నారనిలేఖనములు బోధించుచున్నవి. అపొ.పౌలు ఇట్లనుచున్నాడు."అంధకారములో నుండి వెలుగు ప్రకాశించునుగాక అని పలికిన దేవుడే తన మహిమను గూర్చిన జ్ఞానము యేసుక్రీస్తు వెల్లడి పరచుటకు మా హృదయములలో ప్రకాశించెను.గనుక మేము మమ్మును గూర్చి ప్రకటించుకొనుట లేదు గాని,క్రీస్తు యేసును గూర్చి ఆయన ప్రభువనియు, మమ్మును గూర్చి యేసు నిమిత్తము మీ పరిచారకులమనియు ప్రకటించుచున్నాము.అయినను ఆ బలాధిక్యము మా మూలమైనది కాక దేవునిదై యుండునట్లు మంటి ఘటములలో ఈ ఐశ్వర్యము మాకు కలదు"(2 కొరింధి 4:5-7).మంటి ఘటముల వంటి మానవులను సువార్త ప్రచారము నిమిత్తము దేవుడు ఏర్పరచుకొనినట్లు ఇక్కడ అపొ.పౌలు చెప్పుచున్నాడు.అపొస్తులుల కార్యములు అను పుస్తకములో క్రైస్తవులుగా మార్పుచెందిన వారి సందర్భములనేకములు వ్రాయబడి యున్నవి.వాటిలో ఏ ఒక్క సందర్భులోను కూడ మానవులు లేకుండ సువార్త బోధింపబడలేదు.రక్షణపొందు విధానమును మానవులకు మానవులే బోధించిరి.ఎందువలన?మానవులనుండి మానవులకు సువార్త బోధింపబడవలెనని ప్రభువు నిశ్చయించినందువలన.అందుకే లేఖనముల ద్వారా గాక మరింకొక విధముగా ప్రభువు ఈ నాడు మానవులతో మాటలాడుట లేదని మనమెరుగుదుము.

లోకమంతటికి సువార్తను బోధించే బాధ్యతను మన ప్రభువు దేవదూతలకు ఇయ్యలేదుగాని మానవులకే ఇచ్చెను."మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వ సృష్టికి సువార్తను ప్రకటించుడి.నమ్మి బాప్తీస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనివానికి శిక్ష విధింపబడునని" ఆయన తన శిష్యులకాజ్ఞాపించెను(మార్కు 16:15,16).అందుకే "ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడును.వారు విశ్వసింపని వానికి ఎట్లు ప్రార్థన చేయుదురు?వినని వానిని ఎట్లు విశ్వసించుదురు?ప్రకటించువాడు లేకకుండ వారెట్లు విందురు? ప్రకటించువారు పంపబడనియెడల ఎట్లు ప్రకటించుదురు? ఇందువిషయమై ఉత్తమమైన వాటిని గూర్చిన సువార్త ప్రకటించువారి పాదములెంతో సుందరమైనవి అని వ్రాయబడి యున్నది" (రోమా 10:13-15). ప్రజలు విని విశ్వసించునట్లు సువార్త బోధింప

బడవలెను.సువార్త బోధింపబడ వలెనన్న సువార్తికులు అవసరము. అందుకే, వాక్యమును ప్రకటించుము, సమయ మందును,అసమయమందును ప్రయాస పడుము; సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుము, గద్దించుము, బుద్ధిచెప్పుము''అని అపో.పౌలు తిమోతిని హెచ్చరించెను (2 తిమో 4:2).

ప్రభువు ఈనాడు మనలను ఎట్లు పిలుచుచున్నారు? ప్రకటింప బడుచున్న తన సువార్త ద్వారా పిలుచుచున్నారు. థెస్సలోనీకయులో యున్న క్రైస్తవులకు పౌలు ఇట్లు వ్రాసెను."మీరీలాగున రక్షింప బడి మన ప్రభువైన క్రీస్తుయొక్క మహిమను పొందవలెనని,ఆయన మా సువార్త వలన మిమ్మును పిలిచెను'' (2 థెస్స 2:14).పౌలు వారికి సువార్తను బోధించెను.వారు దానిని విని విశ్వసించి,దానికి లోబడిరి. గనుక క్రీస్తునొద్దకు వారట్లు సువార్త ద్వారా పిలువబడిరి. థెస్సలోనీకయులోని క్రైస్తవుల వలనే నేడు క్రైస్తవులమై యున్న మనలను కూడ ఆయన పిలిచెను.ఆ పిలుపును యేసుక్రీస్తు అద్భుత స్వరముతో పిలువలేదు గాని,మాకు సువార్త బోధింపబడెను. మేము దానిని విని విశ్వసించి, దానికి లోబడితిమి. ప్రభువు మమ్మును రక్షించి తన సంఘముతో మమ్మును చేర్చెను.మేము సువార్తను ఇతరులకు బోధించునప్పుడు అదే సంగతి మరల జరుగుచున్నది. ప్రభువు ఒకని ఒక విధముగాను,మరొకని ఇంకొక విధముగాను పిలుచుట లేదు. సరిగదా, ఆయన అందరినీ తన సువార్త ద్వారా ఒకే రీతిగా పిలుచుచున్నారు.

అవును, దేవుడు మనతో మాటలాడుచున్నారు.గాని ఆయన క్రీస్తు ద్వారా మాట్లాడుచున్నారు.క్రీస్తు తన వాక్యము ద్వారా ఈనాడు మనతో మాటలాడుచున్నారు.క్రీస్తుకు విధేయులైన వారు ఇతరులకు సువార్తను బోధించే బాధ్యతను కలిగియున్నారు.సువార్తను బోధించుట ద్వారా పాపములోబడి నశించిపోవుచున్న వారిని ప్రభువు పిలుచుచున్నారు (మత్తయి 11:28-30).

సువార్త ద్వారా క్రీస్తు పిలుపును నీవు విన్నావా? ఆయనయందు విశ్వాసముంచుము. నీ పాపముల విషయమై మారు మనస్సు పొందుము, క్రీస్తులోనికి బాప్తిస్మము పొందుట ద్వారా సువార్తకు లోబడుము. అనేకులకు సువార్త పిలుపును అందించి ధన్యుడవు కమ్ము!!

# స్వాతంత్ర్యము

మన భారతదేశమునకు ఆగష్టు 15,1947 సం॥న ఆంగ్లేయుల పరిపాలన నుండి స్వాతంత్ర్యము వచ్చినది.అప్పటి నుండి మనదేశమునకు ఒక ర జ్యాంగాన్ని ఏర్పాటు చేసికొని దాని ప్రకారముగా మన దేశాన్ని మనమే పరిపాలించు కొనుచున్నాము.ఇది చాల గర్వించదగిన విషయమే.కాని ప్రస్తుత పరిస్థితులను చూచి నట్లయిన మనకు నిజంగా స్వాతంత్ర్యం వచ్చిందా? అని అనిపిస్తుంది. ఎందుకనగా ఎక్కడ చూచినా అ..నీతి, అరాచకాలు, అత్యాచారాలు దోపిడీలు హత్యలు మొ॥నవి కలుగుచున్నవి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా అవినీతి, అరాచకాల నుండి విడుదల పొందలేదు. అనగా వ్యక్తికి స్వేచ్ఛ లేదు.

పాపము(అవినీతి) చేయు ప్రతివాడు పాపమునకు (అవినీతికి) దాసుడు.ఏ బేధములేదు అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు. పాపమునుండి (అవినీతి నుండి) విడిపించుటకు పాపులు (అవినీతి పరులు) పనికి రారు.పాపము నుండి విడిపించేవాడు పరిశుద్ధుడైన యేసుక్రీస్తు మాత్రమే.

"తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును(విడిపించును) గనుక ఆయనకు యేసు అనిపేరు పెట్టుదువు"(మత్తయి 1:21).

సామాజిక స్వాతంత్ర్యముతో పాటు వ్యక్తిగత ఆత్మీయ స్వాతంత్ర్యము అవుసరము.

**1. స్వాతంత్ర్యము అనగా పాపముల నుండి విడుదల:**

దేవుడు పాపిని ప్రేమిస్తారు గాని పాపమును ద్వేషిస్తారు."క్రీస్తు మనలను ప్రస్తుతపు దుష్టకాలములో నుండి విమోచింపవలెనని మన పాపముల నిమిత్తము తన్నుతాను అర్పించుకొనెను" (గలతీ 1:4).

"ఎందుకనగా మనమాయన యందు దేవుని నీతి అగునట్లు పాపమెరు గని ఆయనను మన కోసము పాపముగా చేసెను"(2 కొరి 5:21).

"మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా రక్షణ పొందుటకే దేవుడు మనలను నియమించెనుగాని ఉగ్రత పాలగుటకు నియమింపలేదు"(1 థెస్స 5:9).

అందుచేత ఎవరైతే యేసుక్రీస్తు వలనే రక్షణకలదని విశ్వసించి యేసుక్రీస్తు

దేవుని కుమారుడని ఒప్పుకొని పాపక్షమాణ నిమిత్తము బాప్తిస్మము పొందుతారో వారు రక్షింపబడతారు. పాపమనే దాస్యమునుండి విడిపింపబడి స్వతంత్రులవుతారు.కనుక యేసుక్రీస్తు ఈ దుష్టలోకములోనుండి మనలను విడిపించారు.

**2. ధర్మశాస్త్రము నుండి విడుదల:**

ధర్మశాస్త్రము మానవుని పాపిగా పరిగణిస్తుంది గాని పాప విమోచనకు పరిష్కారము చూపలేదు.గాని దేవుని ప్రేమ మాత్రమే మనల్ని ధర్మశాస్త్రము ఆరోపించే నేరారోపణ నుండి విమోచించెను. ధర్మశాస్త్రములో 600కు పైగా ఆజ్ఞలు ఉన్నవి. అన్ని ఆజ్ఞలను మనము పాటించ లేము. ఏదోఒక ఆజ్ఞలో మనము తప్పిపోతాము కాని ప్రభువైన యేసుక్రీస్తు మాత్రమే ధర్మశాస్త్రమును సంపూర్ణముగా నెరవేర్చెను.

"ఆయన స్త్రీ యందు పుట్టి మనము దత్త పుత్రులము కావలెనని ధర్మ శాస్త్రమునకు లోబడియున్న వారిని విమో చించుటకై ధర్మశాస్త్రమునకు లోబడిన వాడాయెను"(గలతీ 4:5).

కనుక దేవుని ప్రేమచేత ఆయన దేవుని కృప వలననే ధర్మశాస్త్రము నుండి విమోచింపబడ్డాము.

**3. స్వాతంత్ర్యమనగా శరీర క్రియల నుండి విడుదల:**

"సహోదరులారా మీరు స్వతంత్రులుగా ఉండుటకు పిలువబడితిరి ఆ స్వాతంత్ర్యమును శరీరక్రియలకు హేతువు చేసికొనక ప్రేమకలిగినవారై యొకని నొకడు దాసులై యుండుడి"(గలతీ 5:16). "క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని ఇచ్ఛలతోను దురాశలతోను సిలువవేసి యున్నారు" (గలతీ 5:24). "ఆత్మానుసారముగా నడుచుకొనుడి అప్పుడు శరీరేచ్ఛలను నెరవేర్చరు(గలతీ 5:16).

**4. స్వాతంత్ర్యము కుమారులకే స్వంతము:**

"యేసు తన శిష్యులతో కపెర్నహూమునకు వెళ్ళినప్పుడు సుంకము వసూలు చేయువారువచ్చి,ఇదిగో మీ బోధకుడు అరషెకెలు పన్నుచెల్లింపడా? అని నిలదీస్తుండగా వారికి సమాధాన మిచ్చి లోపలికి వస్తున్న పేతురును పిలిచి, సీమోనూ! భూరాజులు ఎవరి యొద్ద పన్నులు వసూలు చేస్తారు? కుమారుల యొద్ద వసూలు చేస్తారా?అన్యుల యొద్ద

వసూలు చేస్తారా? అని ప్రభువు ప్రశ్నించినపుడు అన్యుల యొద్దనే అని పేతురు చెప్పిన సమాధానముతో సంతృప్తిచెంది, "అయితే కుమారులు స్వతంత్రులే" అని చెప్పెను. అయితే అధికారులకు అభ్యంతరము కలుగకుండునట్లు గాలము వేసి చేపను పట్టి దాని నోటిలో గల షెకెలుతో నీకు నాకు సుంకము చెల్లించుమని పేతురుకు చెప్పారు(మత్తయి 17:24-27). తన్ను ఎందరంగీకరించిరో వారందరికి అనగా తన నామమందు విశ్వాసముంచు వారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారమిచ్చెను(యోహాను 1:12).

"మీరు క్రీస్తు సంబంధులైతే అబ్రాహాము సంతానమై యుండి వాగ్దాన ప్రకారము వారసులై యున్నారు"(గలతీ 3:29). "కాబట్టి నీవిక దాసుడవుకావు, కుమారుడవే. కుమారుడవైతే దేవుని ద్వారా వారసుడవు" (గలతీ 4:7). "ప్రభువు వలన పిలువబడిన దాసుడు ప్రభువు వలన స్వాతంత్ర్యము పొందినవాడు"(1కొరింథి 7:22). కనుక స్వాతంత్ర్యము కుమారులకే స్వంతము.

**5. దేవుని ఆత్మ ఉంటేనే ఆత్మీయ స్వాతంత్ర్యము:**

స్వతంత్రులుగా ఉన్నవారు ఆ దేశపౌరసత్వమున కల్గియుంటారు. స్వతంత్రులుగా ఉండాలనే ఆశతో చాలామంది రోమాసామ్రాజ్యపు పౌరసత్వాన్ని సొమ్ములిచ్చి కొనుక్కొనేవారు. అట్టి స్వతంత్రులకు చట్టసభలలో సభ్యులుగాను, అధికారులుగాను ఉండే అవకాశం ఉన్నది. కఠినమైనశిక్షలు వారికి విధించుటకు వీలు లేదు. అందుకే లూసియా అనే సహస్రాధి పతి రూకలిచ్చి మరీపౌరసత్వాన్ని కొనుక్కొన్నాడు (అపో.కా. 22:28). అయితే పౌలు పుట్టుకతోనే రోమా పౌరసత్వాన్ని కల్గియున్నాడు. దేవుడిచ్చే ఆత్మీయ స్వాతంత్ర్యము కొరకు అన్నింటిని పెంటతో సమానముగా ఎంచుకొన్నాడు.

"ప్రభువు ఆత్మ ఎక్కడ ఉండునో అక్కడ స్వాతంత్ర్యముండును" (2 కొరింథీ 3:17).

"సత్యస్వరూపియైన ఆత్మవచ్చినపుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును"(యోహాను 16:13).

**6. సత్యముతోనే స్వాతంత్ర్యము:**

ఆత్మీయ స్వాతంత్ర్యము సత్యము వలనే కలుగును.

"మీరు నా వాక్యమందు

నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించుదురు. అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును"(యోహాను 8:32).

అసత్యము మానవులను బానిసలుగా చేయును. ఆదాము హవ్వలు అసత్యాన్ని అనుసరించారు. గనుక పాపానికి దాసులైనారు. అయితే ప్రభువు "నేనే మార్గమును సత్యమును, జీవమును, నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడు అని చెప్పారు"(యోహా 14:6).

స్వాతంత్రము కావాలంటే స్వేచ్ఛ కావాలంటే ఆయన వాక్యము నందునిలిచి యుండాలి. సత్యాన్ని గ్రహించాలి సత్యాన్ని అనుసరించాలి.

**7. స్వాతంత్ర్యమును ఉపయోగించడం ఎలా?**

"ఈ స్వాతంత్ర్యమును అనుగ్రహించి క్రీస్తుమనలను స్వతంత్రులనుగా చేసియున్నారు. కాబట్టిమీరు స్థిరముగా నిలచి దాస్యమను కాడి క్రింద చిక్కుకొనకుడి"(గలతీ 5:1).

"సహోదరులారా మీరు స్వతంత్రులుగా ఉండుటకు పిలువబడితిరి అయితే ఒక్క మాట ఆస్వాతంత్ర్యమును శరీరక్రియలకు హేతువు చేసికొనక ప్రేమకలిగిన వారై ఒకనికొకరు దాసులైయుండుడి"(గలతీ 5:13).

"స్వతంత్రులైయుండియు దుష్టత్వము కప్పిపెట్టుటకు మీ స్వాతంత్ర్యమును వినియోగపరచక దేవునికి దాసులమని లోబడియుండుడి"(1 పేతు 2:16).

"ఆత్మననుసరించి జీవించువారమైతిమా ఆత్మనునుసరించి నడుచుకొందము. ఒకరి కొకరము వివాదము రేవకయు ఒకరియందొకరము అసూయపడకయు ఉందము"(గలతీ 5:25).

ఆత్మీయ స్వాతంత్ర్యమును అనుగ్రహించుటకు మన ప్రభువైన యేసు సిలువలో తన ప్రాణాన్ని అర్పించారు. ఒకరికొరకు తన ప్రాణమును అర్పించుట చాలా విలువైనది. మనము విలువపెట్టి కొనబడినవారము. గనుక ఆ స్వాతంత్ర్యమును నిలబెట్టుకోవాలి. మన ఆత్మీయ స్వాతంత్ర్యమును కొనసాగించుటకు మనకు ఒక రాజ్యాంగము ఉన్నది. అదే బైబిలు. ఆ వాక్యము(చట్టము)ప్రకారము మనం జీవించినట్లయితే మన ఆత్మీయ స్వాతంత్ర్యమును కడవరకు కాపాడు కొనగలము

- B.S.A. సువార్త

బల్యర్పణ పద్ధతి-14

# నాదాబు,అబీహు
## *(Nadab and Abihu)*

ప్రధాన యాజకుడైన అహరోను కుమారులగు నాదాబు అబీహుల విచారకరమైన మరణమును గూర్చిన సందర్భమును ఈ పాఠములో కొంతమట్టుకు తెలిసికొందము. ఆ రోజు వారు చేసిన పాపము చాలా తీవ్రమైనది. అందువలన దేవుని ఉగ్రతకు పాత్రులై మరణమొందిరి. ఆ సంఘటన గూర్చి లేవీ 10:1-20 లోను,లేవీ16లోను మరియు సంఖ్యా 3:4-5లో చెప్పబడినది. దానినర్థము చేసికొనడానికి దాని వెనుక జరిగిన చరిత్రను కూడ గ్రహించుకోవాలి.

**ఒక ప్రత్యేక దినము:**

ఇశ్రాయేలు చరిత్రలో అదొక అతిప్రత్యేక దినము. నిర్గమ 40: 34-38 తో అది ముడివడి యున్నది. ప్రత్యక్ష గుడార మును తయారు చేయుటకు అవుసరమైన వాటన్నిటిని సిద్ధపరచుటకు విస్తృత ప్రయత్నములు చేయబడినవి.

ఆ రోజున అందుకు కావలసిన సామగ్రి అంతయు సమకూర్చబడెను. ప్రత్యక్షగుడారము నిలువబెట్టబడెను. అన్ని ఏర్పాట్లను మోషే పర్యవేక్షించెను. ఆ గుడారమును తయారు చేయు విధానము నంతయు అతడు దేవుని నుండి సీనాయి కొండమీద పొందియుండెను. ఇయ్యబడిన నమూనా ప్రకారము నిర్మించవలెనని దేవుడు అతనికి హెచ్చరిక ఇచ్చియుండెను. గుడారము సంపూర్ణమైనప్పుడు, మోషే దానిని పరీక్షించి,ప్రతిష్టించుటకు సిద్ధమాయెను,అప్పుడు అకస్మాత్తుగా మేఘము ప్రత్యక్షగుడారమును కమ్మగా యెహోవా తేజస్సు మందిరమును నింపెను (నిర్గమ 40:34). అందునుబట్టి దేవుడు ఇశ్రాయేలీయుల మధ్య తన నివాసమేర్పరచుకొనెనని సూచింపబడెను. అదే సమయములో లేవీకాండము 10వ అధ్యాయములోని సంఘటన జరిగెను. అది ఆవిర్భావదినము. నాటినుండి ప్రత్యక్ష గుడారము దగ్గర పరిహారార్థబలులు, ఆరాధన జరిగించబడెను.

**అహరోను,లేవీ యాజక ధర్మము ఆవిష్కరింపబడెను:**

అహరోను,లేవీయులును యాజకులవలె ప్రతిష్టింపబడి వారు తమ విధులను నిర్వర్తించుటకు సిద్ధముగా యుండిరి. ఆయా బలులనుగూర్చిన వివరణ ఇయ్యబడెను మరియు వివిధ

రకములైన అర్పణలు సిద్ధపరచబడి యుండెను. ఆవిష్కరణకు అందరు,అన్ని సిద్ధపరచబడియుండెను. ఇశ్రాయేలు జనాంగమంతయు అక్కడ హాజరై యుండెను.

ఆహరోను,అతని కుమారులును వారి కొరకు ప్రత్యేకముగా తయారు చేయబడిన దుస్తులను ధరించియుండిరి. ఆ దుస్తులు వారికి అలంకారమును, ఘనతయు కలుగునట్లు ప్రతిష్టిత వస్త్రములు(నిర్గమ 28:2-3). వారు పరలోక ప్రతినిధులుగా భూమి మీద పనిచేయవలెను. అహరోను,అతనికుమారులును యాజకత్వపు విధులకు నియమింపబడక ముందు కొంత సంస్కారనియమములు జరిగించబడవలసి యుండెను. లేవీ 8,9 అధ్యాయములలో ఆహరోను అతని కుమారులను మోషే అభిషేకతైలములతో ప్రతిష్టించుటను మనము చదువగలము. మోషే ప్రతిష్టిత పొట్టేలును వధించి దాని రక్తములో కొంచెము తీసి అహరోనుకును అతని కుమారులకును వారి కుడిచెవుల కొనల మీదను, కుడిచేతి బొట్టన వేళ్లమీదను, కుడికాలు బొట్టన వ్రేళ్లమీదను దాని చమిరెను. ఈ రీతిగా వారి శిరస్సును,చెవులను,చేతులను, కాళ్ళను దేవునిసేవ కొరకు ప్రతిష్టించెను. శిరస్సువారి ఆలోచనలను,చెవులు దేవుని బయల్పాటును వినుటను,చేతులు దేవుని సేవకును,కాళ్లు దేవుని పరిశుద్ధస్థలములో చలించుటకును ప్రతిష్టింపబడెను.

తరువాత మోషే పాపపరిహారార్ధ బలిగా ఒక కోడెను తీసుకొని వచ్చి అహరోను యొక్కయు అతని కుమారుల యొక్కయు పాపపరిహారార్ధ బలిగా దానిని వధించెను (లేవీ 8:14-15). ఈయాజకులు పాపముగలవారే గనుక మొదట తమపాపములకును,పిదప ప్రజల పాపముల కొరకును పరిహారము చేయవలసిన వారని హెబ్రీ 7:27 చెప్పుచున్నది. ప్రజలందరు ప్రత్యక్ష గుడారపు ఆవరణలో కూడుకొని యుండిరి. అహరోను, అతని కుమారులును తాము అర్పింపవలసిన బలులను అర్పించుటకారంభించిరి. వారు సమాధాన బలిని,పాపపరిహార బలిని, అపరాధ బలిని అర్పించిరి. ఆయా జంతువుల క్రొవ్వును తీసి బలిపీఠముపై దేవునికి హోమముగా దహించిరి. దేవుడు సూచనప్రాయముగా అతిపరిశుద్ధ స్థలములో తన నివాసమేర్పరచుకొనెను. ఆయన ఉనికికి సూచనగా రాత్రివేళ అగ్ని

స్థంభమును పగటివేళ మేఘస్థంభమును ఆ మందిరము మీద నిలుచుచుండెను. ఆయా బలులు అర్పించిన తరువాత మోషే అహరోనులు ప్రత్యక్షగుడారము లోపలికి పోయి వెలుపలికి వచ్చి ప్రజలను దీవింపగా యెహోవా మహిమ ప్రజలందరికి కనబడెను. యెహోవా సన్నిధి నుండి అగ్ని బయలు వెళ్లి బలిపీఠము మీదనున్న దహనబలి ద్రవ్యమును,క్రొవ్వును కాల్చివేసెను. ప్రజలందరు దానిని చూచి ఉత్సాహధ్వని చేసిరి(లేవీ 9:23-24).

**తదుపరి సంఘటన:**

అదే సమయములో నాదాబు, అబీహులు తమతమ ధూపార్తులను తీసికొని వాటిలో నిప్పులుంచి వాటిమీద ధూపద్రవ్యము వేసి,యెహోవా తమకాజ్ఞాపింపని వేరొక అగ్నిని ఆయన సన్నిధికి తెచ్చిరి. యెహోవా సన్నిధి నుండి అగ్ని బయలుదేరి వారిని కాల్చివేసెను. వారు యెహోవా సన్నిధిని మృతిబొందిరి(లేవీ 10:1-2).

**వారి పాపములు తేలికయైనవి కాదు:**

నాదాబు అబీహులు చేసిన పొరబాటు స్వల్పమైనది కాదు. దేవుడు కూడ చాలా తీవ్రముగానే స్పందించెనని మనం అనుకోవచ్చును. అయితే నాదాబు అబీహుల పాపములు గంభీరమైనవే. అందువలన దేవుడే నేరుగా కల్పించుకొని స్పందించెను. ఆరోజు ప్రత్యక్షగుడారము, యాజకులు,వారి బలులు అవిష్కరింప బడుచున్న దినమని జ్ఞాపకముంచుకొనుము. హెబ్రీ ఆరాధన క్రమములోని ఏవిషయము లోనైనను వారు తప్పిపోయిన యెడల దేవుడు సహించడు. వారి బలియాగ సంస్కార విషయములలో దేనిని మార్చకూడదు. స్వేచ్ఛాపూర్వకముగా చలించరాదు.

ఇశ్రాయేలీయుల సర్వసమాజ మంతయు దేవుని సన్నిధిలో భక్తి భావములతో తలవంచుకొని యుండగా, నాదాబు అబీహులు అనాలోచితముగా అతిపరిశుద్ధ స్థలములోనికి ప్రవేశించిరి. దేవదూతలు సయితము చలించుటకు భయపడే ప్రదేశములోనికి వారు ప్రవేశించిరి. నిర్గమ 19:24 లో దేవుడు విధించిన మేరను మీరకూడదని,దాని నతిక్రమింపకూడదని దేవుడు ముందుగనే వారికి ఆజ్ఞాపించియుండెను. నాదాబు అబీహులు బలవంతముగా ఆయన సన్నిధిని ప్రవేశించినందున దేవుడు వారి మీదపడెను.

నాదాబు అబీహులు ప్రవర్తన దేవుని అనుమతి బడసినట్టిది కాదు.

సరిగదా దేవుడు ఆజ్ఞాపింపని విధముగా తమ విధులు నిర్వర్తించుటకు మొదలిడిరి. వారు యెహోవా తమకు ఆజ్ఞాపింపని వేరొక అగ్నిని ఆయన సన్నిధికి తెచ్చిరి. నిజానికి వారు దహనబలి పీఠముపై నున్న అగ్నిని తమ ధూపార్తులలోనికి తీసికొని ఆ నిప్పులపై ధూపద్రవ్యముల నర్పించవలసి యున్నది. ఆనిప్పులను మాత్రమే వారు వినియోగించాలి. యెహోవా సన్నిధిని ధూపద్రవ్యములు వేయుటకు దహనబలి పీఠము మీదనున్న అగ్నినే వాడవలెనని లేవీ16:12ను బట్టి విశదమగుచున్నది.

ధూపవేదికను,దానిపైనుపయోగించు అగ్నిని గౌరవించవలెనని నిర్గమ 30:9 వక్కాణించుచున్నది. "మీరు దాని మీద అన్య ధూపమునైనను దహనబలి సంబంధమైన ద్రవ్యమునైనను నైవేద్యము నైనను అర్పింపకూడదు. పానీయము నైనను దాని మీద పోయకూడదు" (నిర్గమ30:9). ప్రతిష్ఠాభిషేకతైలము వంటిది కలుపువాడును అన్యుని మీద దాని పోయువాడును తన ప్రజలలోనుండి కొట్టివేయబడవలెను(నిర్గమ 30:33). యెహోవా ఆజ్ఞాపింపని వేరొక అగ్నివేరొక యాజకుడు వేరొక ధూపతైలములను వాడకూడదు. అహరోను సంతానసంబంధి కాని వాడెవడును యెహోవా సన్నిధిని ధూపము అర్పింపకూడదు (సంఖ్యా 16:40).

యెహోవా ఆజ్ఞాపింపని వేరొక అగ్నిని నాదాబు అబీహులు వినియోగించి తప్పుచేసిరి. వారు ఆ ధూపద్రవ్యములను కాని చోట వినియోగించి తప్పుచేసిరి. వారు "యెహోవా సన్నిధిని" దాని నర్పించిరియనగా వారు అతి పరిశుద్ధ స్థలములో వారు వెళ్లకూడని ప్రదేశములో ఆకార్యమును చేయజూచిరి. సంఖ్యాకాండము 3:4ను బట్టివారు అతి పరిశుద్ధ స్థలములో ప్రవేశించినట్లు గ్రహించుకొనగలము. లేవీ16:1-2 ను బట్టి"యెహోవా సన్నిధి"అనగా యేమిటో మనం గ్రహించుకోగలము. కాని అగ్ని, కాని స్థలము,కాని యాజకులు వారు చేసినవన్నియు తప్పులే. ధూపద్రవ్యము వేయవలసిన చోటు పరిశుద్ధస్థలము. గాని అతి పరిశుద్ధస్థలము కాదు. ఆ ఇద్దరు యాజకులు "యెహోవా తమకు ఆజ్ఞాపింపని"వేరొకఅగ్నిని ఆయనసన్నిధికి తెచ్చినట్లు లేఖనము చెప్పుచున్నది. ఆదినమందు జరిగించవలసిన విధులనుగూర్చి దేవుడు వారికి విశదముగా వివరించి యుండెను. వీటిలో వారు ధూపద్రవ్యముల అర్పణ

యర్పించుటను గూర్చి యేమి చెప్పలేదు. నాదాబుఅబీహులు దేవుని హెచ్చరికలను కేవలము నిర్లక్ష్యము చేసి,తమ స్వంత యిష్టము చొప్పున చేయుట కారంభించిరి. అందువలన దేవుడు జోక్యము చేసికొని వారి స్వేచ్ఛాయుత ప్రవర్తన వలన మరణముకు గురిచేసెను.

**ఆయన అజ్ఞలేకుండా ప్రవర్తించుట పాపము:**

ఆత్మీయ సంబంధవిషయము లలో,ముఖ్యముగా ఆరాధనవిషయములో ఆయన అజ్ఞలేకుండ ప్రవర్తించుట దేవుని దృష్టిలో హేయము. మరియు ఆయన ఆజ్ఞకు వ్యతిరేకముగా ప్రవర్తించుటయు ఆయనకు హేయము. నాదాబు అబీహుల విషయములో దేవుడు ఆజ్ఞలనిచ్చెను. గాని వారు వాటిని నిర్లక్ష్యము చేసిరి. మరియు దేవుడు ఆజ్ఞాపించని విషయములో వారు తమన్వంత కార్యకలాపములు కొనసాగింప జూచిరి. "మొదటి నిబంధన కైతే సేవానియమములును ఈలోక సంబంధ మైన పరిశుద్ధ స్థలమును ఉండెను"అని హెబ్రీ 9:1 చెప్పుచున్నది. ఆరాధన సేవానియమములు, నంస్కారములు ప్రతిష్టించినది దేవుడే. లేవీకాండము 10 అధ్యాయము ప్రకారము ఆయన సేవానియమములను ఉల్లంఘిచిన వారిని ఆయన ఉపేక్షించరు.

**ప్రధాన యాజకుడు మాత్రమే:**

పాప ప్రాయశ్చిత్త దినమందు ప్రధానయాజకుడొక్కడు మాత్రమే అతి పరిశుద్ధ స్థలములో ప్రవేశించేవాడు. దేవుడు మోషేతో ఇట్లు చెప్పారు. "నేను కరుణాపీఠము మీద మేఘములో కనబడుదును గనుక నీ సహోదరుడైన అహరోను చావకయుండునట్లు అతడు మందసము మీద కరుణాపీఠము ఎదుట నున్న అడ్డతెర లోపలికి ఎల్లప్పుడును రాకూడదని చెప్పుము" (లేవీ 16:2). నాదాబు అబీహులపాపము వలన దేవుడు అహరోనును హెచ్చరికచేయవలసి వచ్చెను. ప్రాయశ్చిత్తము చేయుటకు ప్రధానయాజకుడు లోపలికి పోవునప్పుడు అతడు బయటికి వచ్చువరకు ఏ మనుష్యుడును ప్రత్యక్ష గుడారములో ఉండరాదని లేవీ16:17 లో దేవుడు హెచ్చరించెను.

ప్రధానయాజకుని విధులను యేసుక్రీస్తు మన కొరకు ప్రాయశ్చిత్తము చేసి నిర్వర్తించెను. ప్రాయశ్చిత్త దినమున జరుగువిధులలో మాత్రమే గాక,అనాటి బలిలో కూడ యేసుక్రీస్తు సారూప్యముగా ఉన్నారు.

నాదాబు అబీహులు ఆ దిన మందు బహుశ మద్యము సేవించియుండ వచ్చును. వారిని కాల్చిచంపిన తరువాత యెహోవా అహరోనుతో "మీరు ప్రత్యక్ష గుడారములోనికి వచ్చునప్పుడు మీరు చావకుండునట్లు నీవును,నీ కుమారులును ద్రాక్షారసమునే గాని,మద్యమునే గాని త్రాగకూడదు"అని హెచ్చరించెను(లేవీ 10:8-9).నాదాబుఅబీహుల పాపములు స్వల్పముకాదు.వారు బైబిలు సంబంధమైన రూపకమును బుద్ధిపూర్వకముగా భంగపరచిరి.ఆనాడు ఆవిష్కరింప బడుచున్న సంగతులన్నియు యేసుక్రీస్తులో నిజస్వరూపముగా నెరవేర్చబడు ఛాయరూపకములే.

అంత అకస్మాత్తుగా దేవుడు ఎందుకు కల్పించుకొన్నారో ఆయనే తెలియజేసెను. ఆయన"నాయొద్దనుండు వారి యందు నేను నన్ను పరిశుద్ధ పరచు కొందును;ప్రజలందరి యెదుట నన్ను మహిమపరచుకొందును"అని లేవీ 10:3లో తెలియజేసెను.ఇంకొక మాటలో దేవునికి యాజకులుగా పనిచేయువారు ఆయనను ఘనపరచాలి మహిమపరచాలి. దేవుడిచ్చిన నమునాను మార్చేహక్కు ఏ మానవునికిని లేదు.ఆదినమందు ప్రత్యక్ష గుడారము యెదుట ప్రజలందరు సమావేశమై యుండిరి.ఆ యిద్దరు యాజకులు దేవుని చట్టాన్ని ఉల్లంఘించుటకు దేవుడు సెలవిచ్చిన యెడల ఆయన తనప్రజలను పాలించుట అసాధ్యమగును.

అహరోను ఏడ్వకూడదు:

"మీరు తలవిరియ బోసుకొన కూడదు,బట్టలను చింపుకొనరాదు,కాని యెహోవా వారిని కాల్చినందుకు ఇశ్రాయేలీయుల యింటివారందరు ఏడవ వచ్చును"అని వారికి చెప్పబడెను(లేవీ 10:6).ఆ రోజున అహరోను దేవునితో ఏ విషయములోను విభేధించరాదు.దేవుని ప్రతినిధులు ఆయన క్రియలతో సంపూర్తిగ ఏకీభవించవలెను.అహరోను తనయిద్దరి కుమారుల మరణము విషయమై ఎవ్విధమైన నిరాశ వ్యక్తపరచకూడదు.

ఆదినమందు ఇంకొక సేవానియమము ఉల్లంఘించబడెను.లేవీ 10:16లో మోషే పాపపరిహారార్థ బలియగు మేకను కనుగొనవలెనని వెదకినప్పుడు అదికాలి పోయి యుండెను.ఆ బలి యొక్క రక్తము ప్రాయశ్చిత్తముగా పరిశుద్ధస్థలములోనికి కొనిపోబడలేదు.దాని మాంసమును యాజకులు ప్రత్యక్షగుడారపు ఆవరణలో

తినవలసి యుండెను.గాని అది బయటకు కొనిపోబడి కాల్చివేయబడెను.యిది కూడా దేవుని యాజ్ఞకు వ్యతిరేకముగానే జరిగెను.

"మీరు పరిశుద్ధస్థలములో ఆ పాపపరిహారార్థబలిపశువును ఏలతిన లేదు?"అని మోషే ప్రశ్నించగా,అహరోను "ఇదిగో నేడు పాపపరిహారార్థబలిపశువును దహన బలిద్రవ్యమును యెహోవాసన్నిధికి వారుతేగా ఇట్టి ఆపదలు నాకు సంభవించెను.నేను పాపపరిహారార్థమైన బలిద్రవ్యమును నేడుతినిన యెడల అది యెహోవా దృష్టికి మంచిదగునా?అనెను" (లేవీ 10:17-19).మోషే ఆ మాటవిని ఒప్పుకొనెను.

బలిపశువు మాంసమును ప్రత్యక్షగుడార ఆవరణములో తినుట దేవునికిని ఆయన ప్రజలకును మధ్యనున్న పండుగ వాతావరణమని గమనించుము. ఆ విందును దేవుడే తన యింటిలో ఏర్పాటు చేసెను.అట్టి సందర్భములో అహరోను ఆ బలి పశువును తినిన యెడల దేవుడు సంతోషించునా? సంతోషించరు. మోషేకూడ అహరోనుతో ఏకీభవించెను. అహరోను యొక్క తలంపులు నాదాబు అబీహుల చేష్టలకు వేరై యుండెను.నాదాబు అబీహులు అన్ని జాగ్రత్తలను గాలికి వదిలివేసిరి.ఇప్పుడు అహరోను అతి జాగరూకతతో చలించ బాధ్యుడైయున్నాడు.నాదాబు అబీహుల పాపములు అనేకములు,వారు దేవుని సేవానియమములను వక్రీకరింపబూను కొనిరి.గాని దేవుడు వారి విషయమై తీవ్రముగ స్పందించెను.ఈ ముఖ్యసంఘటన నుండి మనం నేర్చుకొనదగు అనేక పాఠములున్నవి.

**గమనిక :**

**సత్యవాక్కు సాలు చందా మీరు ఇంకను పంపని యెడల వెంటనే పంపించండి. మీ బంధు మిత్రులు ఈ పత్రిక చదివేలాగున ప్రోత్సహించండి.**

**- ఎడిటర్**

# సాతాను యొక్క తంత్రములు

## *(Devil's Devices)*

Ronnie Gootam

"అప్పుడు అపవాది చేత శోధించ బడుటకు యేసు అరణ్యమునకు కొనిపోబడెను" (మత్తయి 4:1).

**పరిచయము**

1. దేవుని ప్రజలను ఆయన నుండి తొలగించడానికి అపవాది అన్ని ప్రయత్నములు చేయును. కొన్నిసార్లు వాడు విజయము సాధించును, మరి కొన్నిసార్లు వాడు అపజయమెదుర్కొనును.

ఎ) వాడు హవ్వను శోధించాడు. (ఆది 3:1-6.)

బి) మాటలను మార్చుట వలన సాతాను శోధించాడు. (ఆది 3:4-5.)

సి) హవ్వ శోధనకులోంగిపోయి నిషేధింపబడిన ఫలమును తినెను(ఆది 3:6).

డి) హవ్వ కొన్ని ఫలములను తిని ఆదాముకును యిచ్చెను. అతడు వాటిని తినెను. (ఆది 3:6).

**2. సాతాను యోబుకు శ్రమలను కలిగించాడు:**

ఎ)దేవుడు తన రక్షణవలయమును యోబు నుండి తీసివేస్తే,యోబు దేవుని శపిస్తాడని అపవాది వాదించాడు. (యోబు 1:10-11).

బి)యోబును శోధించుటకు దేవుడు అపవాదికి అనుమతి నిచ్చారు. (యోబు 1:12).

సి)దేవుని హింసించునంత గొప్పగా అపవాదికి అనుమతినిచ్చారు(యోబు 1:13-20).

**3. యేసుప్రభువు దేవునికి వ్యతిరేకముగా పాపము చేయునట్లు అపవాది ఆయన నెట్లు శోధించాడో ఈ పాఠములో తెలుసుకొందాము:**

ఎ) సాతానుడు యేసును మూడు మారులు శోధించాడు.

బి) యేసు అపవాది ప్రయత్నములకు లొంగలేదు.

సి) దీనినుండి మనము నేర్చుకొనదగు పాఠములు.

**1. యేసుక్రీస్తుపై అపవాది యొక్క సాహస ప్రయత్నములు:**

**ఎ) యేసును శోధించాడు**

1. యేసు నలువది దివారాత్రులు ఉపవాసముండెను. ఆయన ఆకలిగొనెను (మత్తయి 4:2).

2. మత్తయి 4:3 "నీవు దేవుని కుమారుడవైతే ఈ రాళ్లు రొట్టెలగునట్లు ఆజ్ఞాపించుము"

3. యిది యేసుకు బలహీన ఘడియ,యేసు గనుక అపవాది మాటలకు లొంగిపోతే ఆయనతో అతడు ఏమైనా పనిచేయించుకొనవచ్చునని తలంచాడు.

**బి).దేవునివాక్యమును వక్రీకరించుట**

1. "నీవు దేవుని కుమారుడవైతే క్రిందికి దుముకుము,ఆయన నిన్ను గూర్చితన దూతల కాజ్ఞాపించును.నీ పాదమెప్పుడైనను రాతికి తగులకుండ వారు నిన్ను చేతులతో ఎత్తికొందురు" (మత్తయి 4:6).

2. పరిశుద్ధ లేఖనములను సాతానుడు బాగుగా ఎరుగును,అయినను వాడు జిత్తులమారి.ఇక్కడ కీర్తన 91:11,12ను వల్లిస్తు లేఖనములను వక్రీకరించాడు. యేసుప్రభువు దేవాలయశిఖరము నుండి క్రిందికి దుముకునట్లు ప్రయత్నించాడు.

**సి).తానే దేవునివలె చిత్రీకరించు కొనుట:**

1. "మరల అపవాది మిగుల ఎత్తయిన యొక కొండమీదకి ఆయనను తోడుకొని పోయి యీలోక రాజ్యము లన్నిటిని, వాటి మహిమను ఆయనకు చూపి నీవు సాగిల పడి నాకు నమస్కారము చేసిన యెడల వీటినన్నిటిని నీ కిచ్చెదనని ఆయనతో చెప్పెను"(మత్తయి 4:8-9).

2. తానే సృషికర్త నన్నట్లు సాతానుడు ఇక్కడ మాట్లాడాడు,ఈ లోకాధిపతి నన్నట్లు దాని కొనసాగించు వాడన్నట్లు నటించాడు.

3. తానే దేవుడనన్నట్లు పలికాడు.

**డి)సాతానును జయించే తిన్నని మార్గమును యేసు చూపారు:**

1. రాళ్లను రొట్టెలుగాచేసుకొని తినుమన్న ప్పుడు యేసు లేఖనములను వినియో గించారు.ఆయన ద్వితీ 8:3ను చెబుతు,"మనుష్యుడు రొట్టె వలన మాత్రముకాక, దేవుని నోటనుండి వచ్చు ప్రతి మాటవలన జీవించునని" జవాబిచ్చారు.

2. అపవాది దేవుని వాక్యమును వక్రీకరించినప్పుడు,ఆయన ద్వితీ 6:16ను ఎత్తిచూపుచు, "ప్రభువైన నీ దేవుని శోధింప వలదని"వానికి జవాబిచ్చారు.

3. సాతానుడు తానే దేవుడనన్నట్టు ప్రవర్తింపగా యేసు నిర్గమ 20:4-5ను వినియోగించారు."పైన ఆకాశమందే గాని,క్రిందభూమియందే గాని భూమి క్రింద నీళ్లయందే గాని యుండు దేని రూపమునయినను,విగ్రహమునయినను నీవు చేసుకొనకూడదు,వాటికి సాగిలపడ

కూడదు".మరల యేసువానితో "సాతానా పొమ్ము,ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రము సేవింపవలెను" అని వ్రాయబడియున్నదని చెప్పెను(మత్తయి 4:10).

**2. దీని నుండి మనం యేమి నేర్చుకొనగలము?**

**ఎ)మానవునికి దేవుని వాక్యము అత్యవసరము:**

1. భౌతికాభివృద్ధికొరకు మానవునికి ఆహారము అవుసరము.అట్లే ఆత్మీయాభివృద్ధి కొరకు వానికి దేవుని వాక్యము అవుసరము.మత్తయి 4:4

2. మన ఆత్మీయ జీవిత ఎదుగుదల కొరకు మనము దేవుని వాక్యమును చదవాలి.

**బి)యేసు సాతానుని ఎదురించిన విధానము:**

1. "అపవాదిని ఎదురించుడి,వాడు మీ యొద్దనుండి పారిపోవును"అని బైబిలు చెప్పుచున్నది. యాకోబు 4:7.

2. యేసుఅపవాదిని ఎదురించగానే అపవాది యేసును విడిచిపోయాడు. "అంతట అపవాది ఆయనను విడిచిపోగా, ఇదిగో దేవదూతలు వచ్చి ఆయనకు పరిచర్య చేసిరి"(మత్తయి 4:11).

**సి)మనము దేవుని వాక్యములో బలముగా యుండాలి:**

1)మనలను శోధించు అపవాదికి లేఖనములుతెలుసు. 2) వాడు మోసగాడు, జిత్తులమారి. మన బలహీనతలను బట్టి మనలను శోధిస్తాడు. 3) లేఖనములను మనము బలముగా ఎరిగియుండాలి. మరియు వాటియందు స్థిరముగా నిలచియుండాలి.

**ముగింపు**

1) సృష్టి జరిగిన నాటినుండి దేవుని ప్రజలను ఆయన నుండి దూరము చేయుటకు సాతాను ప్రయత్నించుచునే యున్నాడు. 2)కొన్నిసార్లు జయిస్తాడు, కొన్నిసార్లు ఓడిపోతాడు. 3)హవ్వను జయించాడు,యోబుదగ్గర ఓడిపోయాడు. 4) సృష్టికర్తయైన యేసునే శోధించు టకు వాడు వెనుకాడలేదు. 5)యేసుప్రభువు లేఖనములలో స్థిరముగా నిలబడి అపవాదిని ఎధిరించారు. 6)సాతాను మనలో ప్రతివానిని శోధించుటకు ప్రయత్నిస్తాడు. యేసువలె మనము లేఖనముల యందు స్థిరముగా యుండాలి. 7)మనము అపవాదిని ఎదిరిస్తే వాడు పారిపోతాడు(యాకోబు 4:7).

– రోనీ గూటం

# విచిత్ర పరిసయ్యులు
## *(Peculiar Pharisees)*

యూదుల పరిసయ్యులు ఒక విచిత్రమైన గుంపు.భక్తిగలవారు గాని నీతిగలవారు కారు.సంప్రదాయ బద్ధులు గాని యదార్ధవంతులు కారు,అహంభావము గలవారు గాని దు:ఖపడువారు కారు.

మత్తయి 23 చదువుము.వారి మతమును గూర్చి యేసు మనకు కొంత తెరవిప్పుతారు

మొదటిగా వారేమి బోధించిరో దాన్ని అవలంభించలేదు."గనుక వారు మీతో చెప్పువాటినన్నిటిని అనుసరించి గైకొనుడి,అయినను వారి క్రియల చొప్పున చేయకుడి;వారు చెప్పుదురే గాని చేయరు" అని యేసు వారిని గూర్చి చెప్పారు (మత్తయి 23:3).వారు బోధించేది ఒకటి,చేసేది ఇంకొకటి.వారి మాటలతో వారినడక సరిపడలేదు. వింతైన పరిసయ్యులు!

రెండవదిగా వారిదంతా ఇతరులకు కనబడుటకు మాత్రమే జరిగించు మతము! "మనుష్యులకు కనబడు నిమిత్తము తమ పనులన్నియు చేయుదురు"(మత్తయి 23:5). వారు చేయునదంతా అభినందించబడాలని కోరుకునేవారు.వారేమి చేసినా ప్రదర్శణ కొరకు చేస్తారు.వింతైన పరిసయ్యులు!

మూడవదిగా,వారికి ప్రాముఖ్య సంగతులు స్వల్పము గాను,స్వల్పమైనవి ప్రాముఖ్యముగాను తోచేది. ఈ తరగతిలో వారు పట్టభద్రులు.వారు"పుదీనాలోను, సోపులోను,జీలకర్ర లోను పదియవంతు చెల్లించి ధర్మశాస్త్రములో ప్రధానమైన విషయములను,అనగా న్యాయమును కనికరమునుమ విడిచిపెట్టారు" (మత్తయి 23: 23).

నాల్గవదిగా వారు వెలుపల శృంగారముగా అగుపడుదురు గాని లోపల అసహ్యమైన వారు."వారు వెలుపల మనుష్యులకు నీతిమంతులుగా నగపడుదురు గాని లోపల వేషధారణ తోను అక్రమముతోను నిండి యున్నారు" (మత్తయి 23:28).వారి చేతులు శుభ్రమే గాని వారి హృదయము కాదు. వారికి గుండె మార్పు అవుసరము. ఈ విచిత్రమైన పరిసయ్యులు!

ఐదవదిగా వారు పారంపర్యాచారములను నొక్కివక్కాణించేవారు గాని సత్యమును పాటించేవారు కాదు."మీరు మీ పారంపర్యాచారము నిమిత్తమై దేవుని

వాక్యమును నిరర్థకము చేయుచున్నారు" (మత్తయి 15:6). వారికి దేవుని సత్య వాక్యము,మానవులపారంపర్యాచారము సమానమే.సత్యము పారంపర్యాచారము ఒకదానితో ఒకటి కలసి వారికి నడిచేవి. ఈ వింత పరిసయ్యులకు!

**కొన్నిప్రశ్నలు**

1)నీవు బోధించేది అనుసరించు చున్నావా? నీవు చెప్పినట్లు నడుచు చున్నావా? నడుచుచున్నట్లు చెప్పు చున్నావా?

2) నీ మతమంతా అందరికీ కనడేటందు కేనా?దేవునికి నీమిచేయుచున్నను ప్రజలు తెలిసికొనగోరుచున్నావా?

3)నీకు స్వల్పమైనవి ముఖ్యమా? ముఖ్యమైనవి స్వల్పమా? పెద్దసంగతులు చిన్నవిగాను చిన్నసంగతులు పెద్దవిగాను నీవు చేయుదువా?

4)నీవు పైకి అందముగాను,లోపల కుళ్లుతోను నిండి యున్నావా? నీ చేతులు న్నంత శుభ్రముగా నీ హృదయమున్నదా?

5)సత్యము కంటే పారంపర్యమును ఎక్కువ గౌరవింతువా? నీవు సత్యాన్వేషివా లేక పారంపర్యాచార అన్వేషివా?

వింతైన పరిసయ్యులు!అంతకన్నా వింతైన క్రైస్తవులు!!

– కేత్‌పార్కర్

## సత్యవాణి-క్రీస్తుసంఘము

7-9-35 సాంబమూర్తి వీధి, రామారావు పేట
కుళాయిచెర్వు ఎదురుగా, కాకినాడ-533 004.

ఆరాధన:

ప్రతి ఆదివారము: ఉదయం 9:30 గంటలకు బైబిలుస్టడీ
ఉదయం 10:30 గంటలకు ఆరాధన
ప్రతి బుధవారం :సాయంత్రం 6:30 గంటలకు బైబిలు క్లాసు
ప్రతి శుక్రవారం :సాయంత్రం 4:00 గంటలకు స్త్రీల కూడిక

**అందరు ఆహ్వానితులే.**

# చిరునవ్వు
## (A Smile)

క్రైస్తవుని ముఖముపై చిరునవ్వు ఎంత విలువైనదో! చిరునవ్వు యొక్క విలువ మనం ఎరిగియుంటే,దాన్ని ఎక్కువ ప్రదర్శిస్తాము.

గతవారం ఒక యువకుని ముఖం చూసాను.నా మనసు బాధపడింది.అతని ముఖంలో చిరునవ్వు లేదు.సరిగదా తిరుగుబాటు,ద్వేషము,ఆగ్రహము ఆ ముఖంలో చెక్కినట్లుగుపడింది.ఒకని ముఖం మీదయున్న నవ్వు అతని హృదయంలో యున్న దాన్ని గూర్చి బోలెడంత చెబుతాది.చిరునవ్వుకు యేమీ ఖర్చువదుగాని అది ఇచ్చేది ఎంతో ఎక్కువ.యిచ్చేవానికి కొదువ యేమీవుండదు.గాని దాన్ని పుచ్చుకొనేవాడు ధన్యుడు.నవ్వులేకుండా జీవించే ధనవంతుడెవరులేరు.దరిద్రుడెవడు దాన్ని ఇయ్య కుండా ధనవంతుడు కాజాలడు.నవ్వు గృహంలో సంతోషాన్ని కలుగజేస్తుంది. వ్యాపారంలో పరపతిని సంపాదిస్తాది.అది నిరుత్సాహపరులకు విరుగుడు, విచారవదనుల కది సూర్యుని కిరణాలు,శ్రమలకు ప్రకృతి యొక్క ప్రత్యేక విరుగుడు. దాన్ని అడగలేము,అప్పుతెచ్చుకోలేము,దొంగిలించలేముకూడ.ఏలయనగా దాన్ని యితరులకిచ్చేవరకు అది విలువలేనిది,కొందరు చిరునవ్వు ప్రదర్శించలేనంతగా అలసియుంటారు.అట్టివారికి నీ చిరునవ్వు యివ్వు.ముఖ్యంగా యేమీలేనివాడు చిరునవ్వు కంటే ఎక్కువ యేమీ ఇయ్యలేడు.

జ్ఞానియైనవాడిట్లు వ్రాసాడు:"సంతోషహృదయము ముఖమునకు తేటనిచ్చును.మనో దు:ఖము వలన ఆత్మ నలిగిపోవును"(సామె 15:13).మన దిన దినానుభవమును బట్టి యిది యదార్థము కాదా? స్నేహభావముతో కూడిన చిరునవ్వు, ఆనందవదనమును,సంతోషభరిత హృదయాన్ని సూచిస్తాయి.

"సంతోష హృదయానికి నిత్యము విందుకలుగునని"సొలొమోను చెప్పాడు (సామె 15:15).మానవ జాతి ఎల్లవేళలా సంతోషానందములను వెదకుతారు,గాని అనేక సందర్భాల్లో వారు దానిని కనుగొనరు.కాని స్థావరాల్లో ప్రజలు దాన్ని వెదకుచు యుంటారు.

క్రీస్తునందు మనకు "ఆనందించుడి,మరల చెప్పుదును ఆనందించుడి" యని చెప్పబడినది(ఫిలిప్పీ 4:4). తన కుమారుని అంగీకరించువాడు ఎల్లప్పుడు సంతోషంగా యుండాలని దేవుడు కోరుచున్నారు. ఉన్నత మార్గమందు పయనించువానికి శాంతి సమాధానములు లభించును. "అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకును మీ తలంపులకును కావలి యుండును"(ఫిలిప్పీ 4:7). మన హృదయాల్లో యున్న దేవుని సమాధానము మన ముఖాలపై **చిరునవ్వు** కలుగజేయును.

ఫిలిప్పీ 4:8లో పౌలు ఇట్లు చెప్పాడు:"మెట్టుకు సహోదరులారా,యే యోగ్యత యైనను మెప్పైనను ఉండిన యెడల ఏవి సత్యమైనవో ఏవి మాన్యమైనవో ఏవి న్యాయమైనవో,ఏవి ఖ్యాతిగలవో వాటిమీద ధ్యానముంచుకొనుడి". ఈ సంగతులు మన మనస్సులో యుంటే **చిరునవ్వు**తో ఉండక యుండలేము!

- డేమర్ ఈలమ్

RNI Regd. No. 69973/98
Postal Regd. No. AP/KD-02/2015-17

From :
**SATYAVAKKU**
P.O. Box 80, Kakinada - 533 001

Edited & Published by Joshua Gootam Printed by him at Satya Vani Publication, Sambamurthy St., Kakinada - 533 004.